## <u>పత్రికాప్రకటన</u>

## <u>జూలై 11 లోగా జివియంసిలో ఆశా కార్యకర్తల భర్తీకి దరఖాస్తు చేయాలి</u>

\- కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం, జూలై 6 :- జివియంసి పరిధిలోని స్లమ్ ఏరియాలో ఆశా కార్యకర్తల ఖాళీలను భర్తీ చేయుటకు జూలై 11 వ తేది చివరి తేదిగా కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల మహిళా అభ్యర్థులు దరఖాస్తులను వారికి దగ్గరలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం లేదా ఇ-పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో అందజేయాలని కోరారు. గడువు ముగిసిన తరువాత అనగా జూలై 11 వ తేది తరువాత అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించబడవని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## <u>పత్రికాప్రకటన-2</u>

## <u>ఫిబ్రవరి 2016 లో ఎంపికైన ఆశా కార్యకర్తలు జూలై 12 బుధవారం లోగా సి.యం.ఓ.హెచ్ కి రిపోర్ట్ చేయాలి</u>

\- కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం, జూలై 6 :- జివియంసి ఫిబ్రవరి 2016 లో నిర్వహించిన ఆశా కార్యకర్తల ఇంటర్వ్యూలకు హాజరై ఎంపికైన ఆశా కార్యకర్తలు జూలై 12 వ తేది బుధవారం లోగా వారి యొక్క ఆర్డర్ కాపీతో జివియంసి ప్రజారోగ్య విభాగంలో (చీఫ్ మెడికల్ ఆఫీసర్ హెల్త్) సి.యం.ఓ.హెచ్ కి రిపోర్ట్ చేయాలని కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 12 వతేదిన రిపోర్ట్ చేయని ఆశా కార్యకర్తలను తొలగిస్తారని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

**పౌరసంబంధాల అధికారి**

**జివియంసి**

# <u>పత్రికాప్రకటన-3</u>

## <u>అదునాతన పద్ధతిలో విద్యాబోధనకు డిజిటల్ తరగతులు</u>

- విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు డా.కె.హరిబాబు

- రూ.65 లక్షలతో స్మార్ట్ క్లాస్ రూమ్స్, సోలార్ రూఫ్ టాఫ్‌లు ప్రారంభం

- శాసనసభ్యులు విశాఖ తూర్పు వి.రామక్రిష్ణబాబు, విశాఖ దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్

- ప్రయోగాత్మకంగా తరగతులు ప్రారంభం
- పిల్లల్లో సృజనాత్మకత పెంపొందడానికి - నాణ్యమైన విద్య
- రూ.3 కోట్లతో 124 పాఠశాలల్లో సోలార్ పవర్
- రూ.7 కోట్లతో అన్ని పాఠశాలల మరమ్మత్తులు, రంగులు
- చినవాల్తేర్, కె.డి.పి.యంం యం.వి.డి పాఠశాలల్లో ప్రారంభం
- ఉత్తమ ఫలితాలు సాధన ద్వారా గుర్తింపు
- విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయండి

విశాఖపట్నం, జూలై 6 :- ది గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా ప్రారంభమైన స్మార్ట్ క్లాస్ రూమ్స్ ద్వారా డిజిటల్ తరగతులు అధునాతన పద్దతిలో విద్యాబోధనకు దోహదపడుతుందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు డా.కె.హరిబాబు పేర్కొన్నారు. చినవాల్తేర్, కె.డి.పి.యంం యం.వి.డి పాఠశాలల్లో రూ. 65 లక్షల వ్యయంతో స్మార్ట్ క్లాస్ రూమ్స్‌ను, సోలార్ రూఫ్ టాప్‌లను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.1.09 కోట్లతో మొదటి దశలో ఆరు పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. రూ.5.9 కోట్లతో రెండవ దశలో 25 ఉన్నత పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూంలు ప్రారంభించడానికి చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు. రూ.3 కోట్లతో 124 పాఠశాలల్లో సోలార్ పవర్‌ను ప్రారంభించడానికి జివియంసి కమిషనర్ హరినారాయణన్ కార్యాచరణ ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి, జ్ఞాపకశక్తి పెంపొందడానికి, నాణ్యమైనవిద్యనందించడానికి స్మార్ట్ క్లాస్‌రూంలు ఉపయుక్తంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్యనందించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తే పేరు ప్రఖ్యాతులు సాధించవచ్చునని అభిలషించారు.

ప్రభుత్వ / మున్సిపల్ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలల స్థాయికి తీసుకువచ్చే విధంగా విద్యాబోధన, ఫలితాలుండాలని ప్రతి విద్యార్థి ఉత్తమంగా రూపొందేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

పేజి . .2

విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణబాబు మాట్లాడుతూ జివియంసికి చెందిన అన్ని పాఠశాలలను రూ.7 కోట్లతో మరమ్మత్తులు, రంగులు వేసి అందంగా తీర్చిదిద్దిన కమిషనర్‌ను అభినందించారు. స్మార్ట్ తరగతులు నిర్వహించడానికి స్మార్ట్ భవనాలుగా రూపొందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అన్ని హంగులు అమర్చుతున్నట్లు వివరించారు.

విశాఖ దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనకు దోహదపడతాయని పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం చేస్తున్న కృషి, అందజేస్తున్న సౌకర్యాలను గురించి వివరించడం ద్వారా తల్లిదండ్రులలో ఆత్మ విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

జివియంసి కమిషనర్ హరినారాయణన్ కార్యక్రమాలకు అధ్యక్షతవహిస్తూ జివియంసిలో నిర్వర్తిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

అనంతరం సోలార్ రూఫ్ టాఫ్‌లను, స్మార్ట్ క్లాస్ రూంలను పార్లమెంటు సభ్యులు డా.కె.హరిబాబు, శాసనసభ్యులు వి.రామక్రిష్ణబాబు, వాసుపల్లి గణేష్ కుమార్ లు ప్రారంభించారు.

కార్యక్రమంలో యస్.ఇ వెంకటేశ్వరరావు, ఇ.ఇలు వెంకటి, సుధాకర్, జోనల్ కమిషనర్లు పి.నల్లనయ్య, వి.చక్రధరరావు, డిప్యూటి డి.ఇ.ఓ సి.ఉషారాణి, ప్రధానోపాధ్యాయులు క్రిష్ణవేణి, నాయుడు అయికాం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**పౌరసంబంధాల అధికారి**
**జివియంసి**